# బ్రహ్మకేశాలు



మేనక గాంధి, యాస్మిన్ సింగ్‌తో కలిసి...

# ఇదీ వరుస

1. చింతచెట్టు
2. జమ్మిచెట్టు
3. కదంబ వృక్షం
4. దానిమ్మ చెట్టు
5. అశోక చెట్టు
6. నేరేడు చెట్టు
7. ఏడాకుల పొన్న చెట్టు
8. టేకు చెట్టు
9. కొబ్బరి చెట్టు
10. గుగ్గిలం చెట్టు
11. మర్రి చెట్టు
12. రేగు చెట్టు
13 నువ్వుల చెట్టు
14. నల్లమద్ది చెట్టు
15. కవుకు చెట్టు
16. బూరుగు చెట్టు
17. తులసి చెట్టు (గగ్గెర)
18. రావి చెట్టు
19. మందార చెట్టు

20. మొగలి చెట్టు
21. దేవగన్నేరు చెట్టు
22. మారేడు చెట్టు
23. మోదుగ చెట్టు (తురాయి)
24. బంతి చెట్టు
25. గంగరేని చెట్టు
26. మామిడి చెట్టు
27. తామర పువ్వు చెట్టు
28. పారిజాతం
29. నల్లమందు చెట్టు
30. అరటి చెట్టు

# జమ్మిచెట్టు

లాటిన్‌పేరు : Prosopis spicigera
కుటుంబం : Leguminosae

Prosopis అనే గ్రీకు పదానికి మారుమూల అని అర్థం. Spiciegre అనే పదాన్ని ఆడ్రియన్ వాన్ డెర్ స్పీగల్ అనే 16వ శతాబ్ది వైద్యుడు ఉపయోగించాడు. సంస్కృతంలో శమి అంటే గుత్తి.

వేదాల్లో శమీ వృక్షానికి అగ్నిని నిరోధించే శక్తి ఉందని పేర్కొన్నారు. ఋగ్వేదంలోని ఐతిహ్యం ప్రకారం కురు పాండవుల చంద్రవంశానికి చెందిన పూర్వుడు పురూరవసుడు అనే వాడు జమ్మి, రావి కొమ్మలను ఒకదానితో మరొకటి రుద్దడం వల్ల ప్రాచీనాగ్ని పుట్టించాడు.

రాముడు సీతాదేవిని అన్వేషించే ముందు జమ్మి చెట్టును పూజించాడనడం వల్ల ఈచెట్టు పవిత్రంగా భావించ బడుతోంది. రాజపుత్రుల్లో రాజు సపరివారంగా వెళ్ళి దసరా పదో రోజున జమ్మి చెట్టును పూజించి రాముడు పవిత్రంగా భావించిన వసపిట్టని విడుస్తాడు. దక్కన్‌లో మరాఠీలు జమ్మి చెట్టు మీదికి బాణాలు విడుస్తారు. అదే రోజున నేల రాలే ఆకుల్ని తలపాగల్లో పెట్టుకుంటారు.

జమ్మి చెట్టుని శివ స్థానాల్లో ఒకటిగా భావిస్తారు. శివుని పేర్లలో ఒకటి 'శమీరోహ' అంటే శమీ వృక్షాన్ని అధిరోహించేవాడు.

భరవాదులనే గుజరాత్‌కి చెందిన వారు తమ వివాహ స్తంభాలను జమ్మిచెట్టు కొమ్మలతో చేసుకుంటారు. ఈ చెట్టు మీద 'మేమో' లేక మేనమామ అనే భయంకరమైన దెయ్యం ఉంటుందని వారి నమ్మకం. పంజాబ్‌లో పెళ్ళి కొడుకు పెళ్ళి కూతుర్ని ఇంటికి తీసుకు రావడానికి వెళ్ళేటప్పుడు జమ్మి చెట్టు కొమ్మనొకదాన్ని నరుకుతాడు. పెళ్ళి తంతులకి విఘ్నం కల్పించే దెయ్యాలు ఈ చెట్టు మీద ఉంటాయని వారి నమ్మకం. వాటినీ విధంగా ఎదిరించడం ఆ చర్య వుద్దేశ్యం.

## నాలుగోసారి పెళ్ళాడ్డం ఎలా?

మత్స్యపురాణంలో జమ్మిచెట్టుతో వివాహతంతు గురించిన ప్రసక్తి ఉంది. పూర్వం పురోహితులు నిస్సంతు, అంటే మగపిల్లలు లేని వ్యక్తి రెండు మార్లు వివాహం చేసుకోవడానికి అనుమతించారు. మూడో వివాహం చేసుకున్న అనతికాలంలోనే పురుషుడు మరణిస్తాడనే నమ్మకం ఉండేది. అందుచేత వారసుడు లేని వ్యక్తికి జమ్మిచెట్టుతో పెళ్ళి జరిపించేవారు. ఈ తంతు ఎలా ఉండేదంటే – ఒక శనివారం ఆదివారం ఛాయా (సూర్యుని భార్య) సహిత సూర్యుని ప్రతినిధిగా జమ్మి చెట్టును పూజించేవారు. పంచదార, ఉప్పుడు బియ్యం నివేదించేవారు. పురుషుడు చెట్టుమీద చెయ్యి వేసి, "బ్రహ్మ సృష్టించిన ఓ శమీ వృక్షమా నన్ను రక్షించు. ఓ కరుణామయీ నీ ముందు నేను సాష్టాంగపడుతున్నాను. ఓ సూర్యదుహితా నిన్ను నేను పూజిస్తాను. నీవు నా భార్య కాబోతున్నావు గనుక నన్ను రక్షించు. సకల ప్రాణికోటి నిమిత్తం బ్రహ్మ నిన్ను సృజించాడు. వృక్షాలలో ప్రథమురాలవైన నీ వల్లనే మా పట్ల దేవతల కరుణ వృద్ధి అయింది. తృతీయ వివాహం వల్ల జరిగే అనర్థాన్ని తొలగించు" అనేవాడు.

దీనికి పురోహితుడు. 'కశ్యపుని జాతికి చెందిన ఆదిత్యుని ముని మనుమరాలు, సరళాదేవి మనుమరాలు, నా కుమార్తె అయిన ఆర్క కన్యను నీకు దానం చేస్తున్నాను" అంటాడు.

దీని తరువాత పెరుగు, తేనె. తీపి పదార్థాలు నివేదిస్తారు. పెళ్ళి కొడుకు, జమ్మిచెట్టు మధ్య తెర కట్టి వివాహం శాస్త్రబద్ధం చేస్తారు. కొత్త పెళ్ళి కొడుకు చెట్టుకు దండ వేసిన తరువాత పురోహితుడు ఇద్దర్నీ ఆశీర్వదిస్తాడు. 'దంపతు'లిద్దరి చుట్టూ దారం కట్టి, పెళ్ళి కొడుకు మణికట్టును ఒక కొమ్మకు కడతారు. పవిత్రాగ్ని వెలిగించి, విష్ణు పూజ చేసి పురోహితుడికి రెండు ఆవులు దానం చేస్తారు. ఈ కార్యక్రమం తరువాత పురుషుడు నాలుగో సారి పెళ్ళి చేసుకోడానికి స్వతంత్రుడు.

*జమ్మిచెట్టు ఓ మోస్తరు ఎత్తులో ఎప్పుడూ పచ్చగా వుండే చెట్టు. చివర పలచగా వుంటుంది. చెట్టు కాండం సామాన్యంగా తిన్నగా వుండదు. కొమ్మలకు ముళ్ళు వుంటాయి. ప్రతీ రెమ్మకీ చిన్న ముదురు ఆకులుంటాయి. పూలు పసుపుపచ్చ రంగులో ఐదు రేకులు కలిగివుంటాయి. కాయలు గుత్తులుగా సన్నగా పొడుగ్గా వుండి అక్కడక్కడ కుంచించుకుని వుంటాయి. గుజ్జు కొంచెం తియ్యగా ఉండి గింజలు కలిగి వుంటుంది. ఇది పశుగ్రాసానికి విలువైన చెట్టు.*

# రేగు చెట్టు

**లాటిన్ పేరు :** Zizyphus Jujuba
**కుటుంబం :** Rhamnaceae

ఇంగ్లీషు : Chinese Date, Chinese Fig, Jujube tree
బెంగాలీ : **కుల్** హిందీ : **లెర్**
మరాఠీ : **బొర్** మళయాళం : **ఇల్లంతాయ్**
సంస్కృతం : **బదర, బదరీ** తమిళం : **ఇలందై**
తెలుగు : **రేగు**

Zizyphus అనే పేరు Zizouf అనే అరబిక్ పదంవల్ల వచ్చింది. గింజ వున్న పద్మం అని ఆ పదానికి అర్థం. Zizxphon, Jijube కి గ్రీకు రూపం. కండ, గింజ ఉన్న పండు అని అర్థం. Zizyphwn అనే లాటిన్ పదానిక్కూడా అదే అర్థం.

నరనారాయణులు ఆశ్రమం కోసం హిమాలయ పాదంలో ఒక బదరీ (రేగు) వనాన్ని ఎంచుకున్నారు. నారాయణుడు విష్ణువు అంశ. ఈ స్థలమే బదరీనాథ్, హిందువులకు పవిత్ర యాత్రాస్థలం.

రేగు చెట్టు ఉత్తరభారతంలో ముఖ్యంగా పంజాబ్‌లో జానపద గాథల్లో భాగం. దీన్ని ఇంట్లో పాతడం అశుభమని, దానివల్ల ఇంట్లో వాళ్ళు కలహించు కుంటారని భావిస్తారు. సిక్కులు అమృత్‌సర్‌లోని స్వర్ణ మందిరంలో పూజించే

రేగు చెట్టు వంట చెరకుగా, పశుగ్రాసంగా బాగా ఉపయోగపడుతుంది. వర్షాభావంలో, మంచులో కూడా రేగు మొండిగా పెరుగుతుంది. మెట్ట ప్రాంతాల్లో, బంజర్లలో వెయ్యడానికి మంచి చెట్టు. రేగుపళ్లలో విటమిన్లు ఉంటాయి. వాటిని షర్బత్తులో ఉపయోగిస్తారు. ఆంధ్రదేశంలో వడియాలు, పచ్చళ్లు కూడా పెడతారు. భోగిపళ్లనే పేరుతో పసిపిల్లలకు రేగుపళ్లు నెత్తిమీద పోస్తారు.

"దు:ఖభంజని" రేగు చెట్టు.

బహుశా ఈ చెట్లు పెంచడం అనేది ఒక మహమ్మదీయ కాంట్రాక్టరు రాజా రఘోజీ భోంస్లే (అహమ్మద్ నగర్) దగ్గర నుంచి పొందిన ఇనాం భూమి వల్ల ప్రారంభం అయింది. అతడు సంకరజాతి రేగుపళ్ళను రాజుకు బహుకరించాడు.

## రేగు బలంగా ఎందుకుంటుంది?

### (రామాయణం)

సీత అడవిలో నుంచి మాయమైపోయింది. రామలక్ష్మణులు కంగారుగా వెతికినా ఏ దిశలో వెళ్లాలో తెలియలేదు. ఆ సమయంలో జీర్ణావస్థలో ఉన్న ఒక రేగు చెట్టు వాళ్లని పిలిచింది.

"ప్రభూ, రామా, సీతను తీసుకుపోవడం నేను చూశాను. నా పక్కనుంచే వెళ్లింది. ఆమె వస్త్రాన్ని నా బలం అంతా ఉపయోగించి పట్టుకున్నాను. కానీ నా కొమ్మలు బలహీనంగా ఉన్నాయి. చూడు... ఆమె చీరని చింపగలిగాను. ఇంకా ఒక చీర ముక్క నా ముళ్లకి తగిలి ఉండిపోయింది" అని చెప్పి చెట్టు సిగ్గుతో వంగింది. కానీ చెట్టు ధైర్యానికి రాముడు సంతోషించాడు.

"రేగు వృక్షమా, ఈ చర్యవల్ల నువ్వు అజరామరంగా ఉంటావు. నీ వేర్లవరకూ నరికేసినా, ఒక్క వేరు భూమిలో ఉన్నా నువ్వు మళ్లీ జీవం పోసుకుంటావు" అని దాన్ని ఆశీర్వదించాడు.



# బూరుగు చెట్టు

**లాటిన్ పేర్లు :** BOMBAX MALABARICUM
SALMALIA MALABARICA
**కుటుంబం :** BOMBACACEAE

Bombax పదం Bombux అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. పట్టు పురుగు అని దీని అర్థం. Malabaricum అనేది మలబారు నుంచి వచ్చిన చెట్టు అని సూచిస్తుంది. Salmalia, Shalmali అనే సంస్కృత పదానికి ఇటాలియన్ రూపం

సృష్టికర్త లోకాలను సృజించాక బూరుగు వృక్షం కిందే సేద తీరాడట. గిన్నెలాంటి దీని పూలు శివుడికి పవిత్రమైనవని భావిస్తారు. పూర్తిగా పుష్పించిన చెట్టును ముందుకు చాపిన రెండు చేతుల్లో దీపాలున్న అదృష్ట దేవత లక్ష్మీ దేవితో పోలుస్తారు.

సంస్క ృతంలో దీన్ని యమద్రుమం అంటారు. అంటే యమలోకానికి చెందినదన్నమాట. ఈ చెట్టు ముళ్ళను సప్త నరకాల్లో ఒక చోట పాపుల్ని చిత్రవధ చెయ్యడానికి ఉపయోగిస్తారని మహాభారతంలో ఉంది. పూలతో శోభాయమానంగా ఉండే బూరుగు కాయలు తినడానికి పనికిరావు. మన దేశంలో అన్ని చెట్లకన్నా బూరుగు చెట్టు ఎక్కువగా పక్షుల్ని ఆకర్షిస్తుంది.

## బూరుగు చెట్టుకు ముళ్ళెందుకుంటాయి?

ఒరియా ఆదివాసుల ఐతిహ్యం ప్రకారం జుడాఘర్ గ్రామ రాజుకి ఇద్దరు భార్యలు. కానీ అతనికి పిల్లల్లేరు. తన ఇద్దరు భార్యలంటే అతనికెంతో ఇష్టం కావడం వల్ల మరో వివాహానికి ఇష్టపడలేదు. కానీ రాజ్యానికి వారసుడు కావాలి. ఎవరైనా తన భార్యలకు వంధ్యత్వం నివారిస్తే వారికి అర్ధగ్రామం ఇస్తానని ప్రకటించాడు.

కంగుడదోంగర్ అనే పొరుగు గ్రామంలో కలియాదానో అనే వ్యక్తి వుండేవాడు. అతనికి సాధువని పేరున్నా నిజానికి అతను మనుషుల్ని తినే రాక్షసుడు. ఇద్దరు

భార్యలకీ చికిత్స చేస్తానని రాజుకి కబురు పంపించాడు. కలియా ఇద్దర్నీ చికిత్స కోసం పంపగానే వాళ్లని తినేశాడు. కొన్ని నెలలైంది.

ఇద్దరి భార్యల గురించి అడుగుతూ కలియాకి రాజు నుంచి వర్తమానం వెళ్లింది. కానీ ధ్యానంలో ఉన్నాననే సాకుతో కలియాదానో సమాధానం పంపలేదు. చివరికి జుడాఘర్ రాజు తన మనుషుల్ని వెంట పెట్టుకుని రాణుల్ని తిరిగి తెచ్చుకోవడానికి బయలు దేరాడు. రాజు రావడం చూసి కలియా గ్రామం వెనుక ఉన్న అడవిలోకి పారిపోయాడు. రాజు కలియా గుడిసెలోకి ప్రవేశించాడు. ఖాళీగా ఉంది. సైనికుల్ని వెదకమని ఆజ్ఞాపించాడు. కొన్ని ఎముకలు, తన భార్య ఉంగరం దొరకగానే ఏం జరిగిందో అర్థమైంది. ఆగ్రహంతో కలియాని చంపడానికి అడవిలోకి పరిగెట్టాడు. దిక్కుతోచక ఆ రాక్షసుడు ఒక పొడవాటి చెట్టు ఎక్కేశాడు. ఎక్కుతూ వాడిగా ఉన్న తన పళ్లని పెరికి ఒక్కోదాన్ని చెట్టు బోదెలో ముళ్లలాగ, తన వెనక ఎవరూ ఎక్కలేకుండా నాటాడు. రాజు, అతని సైనికులు ఎంత ప్రయత్నించినా లోతుగా దిగిపోయిన ఆ పళ్లను పెకలించలేకపోయారు. రాజు పైకి ఎక్కలేకపోయాడు. రాక్షసుడు కిందికి దిగలేదు. ఇప్పటికీ అక్కడే కూచుండి పోయాడు అని ఒరియా ఆదివాసులు నమ్ముతారు.

## బూరుగు ఆకులు ఎందుకు రాలుస్తుంది?

హిమాలయాల మధ్యలో నిత్యాకుపచ్చగా ఉండే పెద్ద బూరుగు చెట్టు పెరిగింది. బాటసారులు దాని నీడలో సంవత్సరం పొడుగునా విశ్రమించగలగడంతో ఆ చెట్టు



# రావి చెట్టు

**లాటిన్‌పేరు :** Ficus Religiosa

**కుటుంబం :** Moraceae

ఇంగ్లీష్ : Botree  Peepal Tree

బెంగాలీ : **అశ్వద్ధ**   హిందీ : **పీపల్**

గుజరాతీ : **జరీ**   మళయాళం : **అవశ్రై, అరసు**

మరాఠీ : **అశథ్వ**   సంస్కృతం : **పిప్పల, అశ్వద్ధ, బోధదృమ**

తెలుగు : **అశ్వద్ధ, రావి**

Ficus అంటే అత్తి, Religiosa అంటే పూజార్హమైనది. సంస్కృతంలో అశ్వద్ధం అంటే గుర్రాలు నిలిచే చెట్టు. బోధదృమ అంటే జ్ఞాన వృక్షం అని చెప్పుకోవచ్చు. పీపల్ అనే పదానికి ఆసక్తికరమైన ఉత్పత్తి ఉంది. రావిచెట్టు ఆకులు కూడా Polar చెట్టు ఆకుల్లాగే గలగలమంటాయి.

ఆర్యులు మన దేశంలో దీన్ని మొదటిసారిగా చూసినప్పుడు, వారికి ఉత్తర ప్రాంతాల్లో చూసి అలవాటైన Poplar లేక pappel అని పేరు పెట్టారు. ఇప్పటికీ ఇటలీలో రావి మొక్క నాటితే దాన్ని Populo delleindie లేక Indian poplar అంటారు. పూర్వం భారతీయ వృక్ష జాతుల గురించి చెప్పేటప్పుడు దీన్ని Poplar ఆకులున్న అత్తి చెట్టని వర్ణించారు.

మనదేశంలో మొట్టమొదట చిత్రమైన వృక్షం రావి. వైదిక యుగంలో రావి చెక్కను రాపిడితో నిప్పు పుట్టించడానికి ఉపయోగించారు. రావిచెట్టును పవిత్రంగా భావించడం వల్ల దీన్ని అరుదుగా నరుకుతారు. దీన్ని త్రిమూర్తులుగా భావిస్తారు. వేర్లు బ్రహ్మ, కాండం విష్ణువు, ప్రతి ఆకూ చిన్న దేవతలకు ఆసనం. "పవిత్రమైన అశ్వద్ధానికి మొక్కుతారు. వేర్లలోని బ్రహ్మకూ, కాండంలోని విష్ణువుకీ, ఆకుల్లోని మహేశ్వరునికీ" అని అశ్వద్ధ స్తోత్రంలో అంటారు. పురాణ కథ ప్రకారం విష్ణువు రావి చెట్టు కింద జన్మించారు. అంచేత చెట్టే విష్ణువు అయింది. మరో కథలో

శివుడు, పార్వతి ఆనందంగా క్రీడిస్తుండగా దేవతలు రహస్యంగా విన్నారు. ఉగ్రురాలైన పార్వతి వాళ్లని చెట్లుగా పుట్టమని శపించింది. బ్రహ్మ మోదుగ చెట్టుగా, విష్ణువు, మహేశ్వరుడు రావిచెట్లుగా జన్మించారు.

కొన్ని జాతులలో ప్రేతాత్మలకు పై లోకంలో నీళ్లు దొరకవనే నమ్మకం వుంది. రావిని పై లోకాలకు మార్గంగా భావిస్తారు. అందువల్ల కార్తీక బహుళ, శ్రావణ బహుళల్లో చైత్ర శుక్ల చతుర్దశిలో రావి వేళ్లను నీటితో తడుపుతారు.

రావి చెట్టుకు తరచుగా వేపచెట్టుతో గానీ, అరటి చెట్టుతోగానీ, పెళ్ళి చేస్తారు. రావి, వేప కలిసి పెరిగితే రెండింటినీ భార్యాభర్తలుగా భావిస్తారు. అమావాస్య నెలాఖరు రోజు, ముఖ్యంగా ఆ రోజు సోమవారం అయితే గ్రామస్థులు ఈ జంట చెట్లను పూజించి, పెళ్లితంతు జరిపిస్తారు. సూత్రధారణ అయిన తరువాత చెట్ల చుట్టూ, పాప పరిహారార్థం 108 సార్లు ప్రదక్షిణం చేస్తారు.

బెంగాల్‌లో పూజించే 'మానస' అనే సర్పదేవత రావి చెట్టులో ఉంటుందని నమ్ముతారు. రావి చెట్టు కింద కూచుని ఉండగానే కృష్ణుణ్ణి బోయవాడు బాణంతో వధించాడు.



# మోదుగ చెట్టు (తురాయి)

**లాటిన్ పేరు :** Butea mono sperma, Butea Frondosa.
**ఇంగ్లీషు :** Flame of the Forest Parrot Tree.
**కుటుంబం :** Leguminosae
బెంగాలీ : **పలాశ** హిందీ : **ధక్, పలాశ**
మళయాళం : **బ్రహ్మ వృక్షం, పలాసి** సంస్కృతం : **కింశుక**
మరాఠీ : **కక్రచా, పలాస, పారస్** తమిళం : **పరశు**
తెలుగు : **మోదుగు / తురాయి**

వృక్ష శాస్త్రాన్ని ప్రోత్సహించిన జాన్ స్టూవర్ట్ (1713 – 92) Earl of Bute గౌరవార్థం మోదుగు చెట్టుకు బుటింకూ అనే లాటిన్ పేరు పెట్టారు Monosperma అంటే ఒక్కటే విత్తనం ఉండేదని. Frondosa అంటే బాగా ఆకులు గలదని అర్థం. కింశుక అనే సంస్కృత పదానికి 'చిలక వలె' అని అర్థం. 'ఎంత మెరుపు!' అనే అర్థం కూడా చెప్పుకోవచ్చు. సంస్కృతంలో పలాశ అంటే ఆకు అనీ, అందం అని అర్థం. ఈ చెట్టుకి గల ప్రాచీన నామం "పర్ణ' (ఆకు).



*విరగబూసినపుడు మోదుగ క్షితిజంలో అగ్నివలె వుంటుంది. ఋతుసంహార కావ్యంలో కాళిదాసు మోదుగ వనాలనూ అగ్నితో పోల్చి, భూమి ఎర్రచీర కట్టుకున్న నవవధువులాగ వున్నదంటాడు. అమీర్ ఖుస్రో మోదుగ పూలను రక్తంచిందిన సింహం పంజాలా వున్నదన్నాడు.*

వేదాల్లో తరుచుగా పేర్కొన్న మోదుగ చెట్టు ఆకులకు ఓ ప్రత్యేకత వుంది. చిన్న రెమ్మలకు మూడు మూడు ఆకులుండడంతో అవి త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకి సంకేతంగా భావిస్తారు. కుర్రవాడు సన్యసించినప్పుడు మోదుగ ఆకు తినడానికి ఇస్తారు. అతడి దండం కూడా మోదుగ కర్రతోనే చేస్తారు. మోదుగ పూలను కనకాంబరం, ఎరుపు తాత్కాలిక రంగులు తయారు చెయ్యడానికి ఉపయోగిస్తారు. శైవ, విష్ణు భక్తులు ఆ రంగుల్లో బొట్లు పెట్టుకుంటారు. జమదగ్ని మోదుగ వనంలో చేసిన యజ్ఞానికి అన్ని నదులూ వచ్చినట్లు మహా భారతంలో వర్ణించబడింది.

మోదుగ చంద్రుడికి పవిత్రమైనదంటారు. ఒక పక్షి దేవతలు సేవించే సుర (అమృతం) లో మునిగింది. సుర చంద్రుడివల్లనో చంద్రుడిలోనో తయారైందంటారు. అందులో మునిగిన పక్షి ఈక ఒకటి జారి భూమిమీద పడింది. అదే మోదుగ చెట్టు అయింది.

బౌద్ధులుకూడా మోదుగ చెట్టును పవిత్రంగా భావిస్తారు. ఐతిహ్యం ప్రకారం, మహా మాయాదేవి గౌతముణ్ణి ప్రసవించే క్షణంలో ఒక మోదుగ కొమ్మను ఆసరాగా పట్టుకుంది.

హిందువుల నమ్మకం ప్రకారం అశ్వనీ నక్షత్ర యుగ్మంలో (సెప్టెంబరు మధ్య నుంచి అక్టోబరు మధ్యవరకు) మోదుగ వేరును పురుషుడి మోచేతికి కడితే, అతగాడు ఏ స్త్రీని ముట్టుకున్నా అతనితో మోహంలో పడుతుంది.

బీహార్‌లో మోదుగపూల విచిత్ర నిర్మాణం మీద ఎన్నో పొడుపు కథలున్నాయి. ఒకటి

ఏనుగుదంతం
కానీ దంతం కాదు
సన్యాసి శరీరం
కానీ సన్యాసి కాదు
కాకి తల
కానీ కాకి కాదు
రామచిలుక.

నల్లగా, మృదువుగా ఉండే రక్షక దళాలు కాకి తల, ఎర్రని రేకులు సన్యాసి కాషాయ దుస్తులు, కేసరం ఏనుగు దంతం. పై పొడుగు రేకు చిలక ముక్కు.

# తామర పువ్వు చెట్టు

**లాటిన్ పేరు :** Nelumbo Nucifera Nelumbiam Speciosum
**ఇంగ్లీషు :** Indian Lotus, Egyptian Bean
**కుటుంబం :** Nymphaeaceae
హిందీ : **కమల, పద్మ, సరోజ** గుజరాతీ : **సూర్య కమల**
మళయాళం : **తామర** మరాఠీ : **కమల్**
పంజాబీ : **కవల్, పాంపోష్**
సంస్కృతం : **పద్మ, కమల, అబ్జ, సరోజ**
తమిళం : **తామరై** తెలుగు : **తామర**

Nelumbiam అంటే తామర. ఇది స్వచ్ఛమైన లాటిన్ కాదు. సింహాళ భాషలోని 'నెలుంబ' నుంచి వచ్చింది. Lotus అనే పదం గ్రీకు Lotus నుంచి వొచ్చింది. అబ్జ, సరోజ అనే సంస్కృత పదాల కర్థం – నీటిలో పుట్టినవని. కమల అంటే ఎర్రగా అనీ, కోరదగినదని అర్థం. ప్రశస్తమైన అన్న అర్థం కూడా వుంది.

హిందూ పురాణాల్లో విశ్వానికంతా ఊయల తామర పువ్వు. జల ప్రళయం ప్రపంచాన్ని ముంచెత్తిన తరువాత విష్ణువు నీటిమీద పడుకుని ఉండగా అతని నాభి నుంచి పద్మం ఉద్భవించింది. అందులోంచి సృష్టికర్త బ్రహ్మ బయటపడి ప్రపంచాన్ని సృజించాడు. బ్రహ్మ నామాంతరాల్లో 'సరోజిక్' పద్మానికి సంబంధించినది. ఒకటి. మరొకటి 'కంజ' – పద్మం. మాతృశక్తిని ఆరాధించిన అనార్యుల దగ్గర్నించీ శ్రీలక్ష్మి, విష్ణువు భార్యని ఆర్యులు ఆవహించారు. ఆమెకున్న విశేషణాలలో పద్మ సంభవ, పద్మనేత్ర, పద్మస్థ, పద్మరాగ, పద్మాలంకృత మొదలైనవి. సాంచీ రెండో స్థూపంలో 'శ్రీ' పద్మ సరోవరంలో, ఒక పద్మం మీద నుంచున్నట్టు చిత్రితమైంది. వైదిక పురాణాల్లో

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Brahma+Kesalu](http://kinige.com/book/Brahma+Kesalu)**

* * *